


సెక్టోరల్ అధికారుల విధులపై అవగాహన

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 22 మార్చి, 2024 | పేజీలు : 06

## నిస్పక్షపాతంగా, పారదర్శకంగా

# విధులు నిర్వర్తించాలి



జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి** : గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించి, పోలీస్ స్టేషన్‌లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌పి పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూ కోల్ట్ టీమ్‌లు 24 గంటల పాటు ముమ్మరంగా గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్‌పి పోలీస్ అధికారులు, సిబ్బంది నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు. పోలీస్ సిబ్బందికి కేటాయించిన గ్రామాలను తరచు పర్యటిస్తూ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది డ్యూటీ రిజిస్టర్, వాహనాల తనిఖీ రిజిస్టర్ తనిఖీ చేసారు. అనంతరం చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అక్రమ మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విలువైన వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ శేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రం సందర్శన



పోలీస్ కమీషనర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని లోని ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పదవతరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు. పదవతరగతి పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష సమయం కన్నా గంట ముందు పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీస్ వారు తనిఖీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత,జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని,విద్యార్థులు ఎవరు కూడా పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ ,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఒలంపియాడ్‌లో

# అల్ఫోర్స్‌కు బంగారు పతకాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : కరీంనగర్‌లోని కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విధ్యార్థులు ఎస్ఓఎఫ్ అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. విధ్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో అత్యంత కీలంగా వ్యవహరిస్తున్న సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని విషయాలను విధ్యార్థులకు సమగ్రంగా తెలియజేయాలన్నారు. తద్వారా చదువును సులభంగా నేర్చుకునే విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సైన్స్ పట్ల కనీస అవగాహన ఉండాలన్నారు. నేటి తరంలో పోటీ పరీక్షలలో సైన్స్ ఆధారిత అంశాలకు ప్రత్యేకమైన స్థానం ఉందని, శ్రద్ద వహించి సాధన చేయాలని కోరారు. విధ్యార్థులకు పాఠశాల ప్రణాళికలో భాగంగా ప్రతి వారానికి ఒకసారి సైన్స్ అంశాల పట్ల అవగాహన కల్పించడానికై, పట్టు సాధించడానికై పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల హర్యానాకు చెందిన



ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ ఎన్ఓఎఫ్ వారు నిర్వహించిన అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందిన విధ్యార్థులు కె.హావిష్ తేజ, ఎ.విహాన్ కృష్ణ, కె.రిత్విక్ రెడ్డి, జి.ప్రహాస్ మోహన్ (5వ), వి.విహాన్ కృష్ణ, మెహర్ (3వ), జిజోయల్ డేవిస్(4వ), డి.చంద్రబోస్, కె.రిత్విక్ రెడ్డి, జి.ప్రహాస్ మోహన్ (5వ), శివ స్మరన్, బి.సాయి హార్షిత్(6వ)తో పాటు పలువురు విధ్యార్థులు బంగారు పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. విధ్యార్థులకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## నయనానందం నృసింహుని కల్యాణ మహోత్సవం



# న్యాయ విచారణ చేపట్టిన ఆర్‌డిఓ



ప్రజాపక్షం/కరీంనగర్‌: గత 2022లో కరీంనగర్‌లోని 40 డివిజన్ వావిలాలపల్లిలోగల రమాదేవి ఇంటి వద్ద నిబంధనలకు విరుద్ధంగా జరిగిన పేలుళ్లపై, అక్రమ నిర్మాణాలు, కూల్చివేతలు, హద్దుల చెరిపివేసారం టున్న ఘటనపై కుటుంబ సభ్యులు ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి అధికారులు దిగివచ్చారు. రెండేళ్లుగా జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం నుంచి గవర్నర్ వరకు ఫిర్యాదులు చేసినప్పటికీ దోషులు తప్పించుకునే ప్రయత్నం చేసారని బాధితులు వాపోయారు. తాజాగా మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేయాలని కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం మెజిస్టీరియల్ విచారణలో భాగంగా ఆర్డీవో కె.మహేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్‌తో కలిసి పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రత్యక్ష సాక్షులైన స్థానికుల నుంచి వివరాలు, ఆధారాలు సేకరించారు. ఈ సంధర్బంగా రమాదేవి కుటుంబ సభ్యులు ఘటనపై పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. పేలుళ్ల, అక్రమ నిర్మాణాలకు పాల్పడిన ఒంటెల సత్యనారాయణ, సుమలు తమ కుటుంబ సభ్యులను వేదించిన తీరును వివరించామన్నారు. సాక్ష్యాలు చెప్పరాదని, ఫిర్యాదులు ఇవ్వొద్దని దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని, వారి ఆగడాలపై కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అనేక మార్లు ఫిర్యాదు చేసినా తప్పుడు సమాచారం, ఫిర్యాదులు ఇస్తూ రాజకీయంగా తప్పించుకునే ప్రయత్నాలు చేశారన్నారు. వారి బెదిరింపులతో మానసికంగా ఆరోగ్యంగా క్షీణించడం జరిగిందన్నారు. 80 దాటిన వయస్సులోనూ ప్రతి అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని రమాదేవి ఆవేదన వ్యక్తం చేసింది. తమ కుటుంబంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని, అవసరమైతే కుటుంబాన్ని హత మారుస్తామని, పోలీసులే వచ్చి రాత్రి ఎత్తుకెళ్తారని, వారికి పోలీసులే అనుకూలంగా ఉన్నారని బెదిరింపులకు పాల్పడ్డారని వాపోయారు. అనేక మార్లు పోలీస్‌స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయగా వివరాలు సేకరించారని, జరిగిన నష్టాన్ని వివరించామని తెలిపారు. తమ కుటుంబానికి మాజీ కార్పోరేటర్ అయిన ఒంటెల సత్యనారాయణ, సుమ, వారి అనుచరుల నుంచి ప్రాణహాని ఉందన్నారు. గతంలో చేసిన అన్ని ఫిర్యాదులపై సమాచారం అందించామని, శ్వేత పత్రం విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. పూర్తివివరాలు సేకరించి సమగ్ర దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తూ శ్వేత పత్రం విడుదల చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు

## డిసిసి సెక్రటరీగా పనాస కళావతి నియామకం



ప్రజాపక్షం/నస్పూర్ : కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా సెక్రటరీగా నస్పూర్ మండలంలోని సంఘ మల్లయ్యపల్లెకు చెందిన పనాస కళావతి నియామకం అయ్యారు. ఈ మేరకు మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీకి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, పార్టీని జిల్లాలో బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు.

## సమస్యలపై మంత్రి సానుకూల స్పందన



ప్రజాపక్షం/చొప్పదండిః ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి దర్శనానికి వెళ్తున్న రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను రహదారిపై రుక్మాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం గ్రామంలోని సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : వైద్య ఆరోగ్యశాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలు తీరు, సంఖ్యలను ఎప్పటికప్పుడు డాటాను స, సకాలంలో ఆన్ లైన్ లో నమోదు చేయాలని సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ లో గల సమావేశ మందిరంలో కరీంనగర్ పూర్వ ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఎంఎల్‌హెచ్ పీ డాక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏఎన్‌ఎం సిబ్బందిలకు హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం హెచ్‌ఎంఐఎస్, హెచ్‌ఐవి, ఎయిడ్స్ పై అవగాహన, డాటా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, రోగ నిర్ధారణ పరీక్ష, కౌన్సిలింగ్ కేంద్రాల పనితీరు, సుఖరోగాలు నిర్ధారణ పరీక్షలు, మందులు, వాటి మందుల వివరాలు గర్భిణీ స్త్రీలు, పార్ట్నర్ పరీక్షలు మొదలగు వివరాలను కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కార్యక్రమ నిర్వహణ అధికారి కే సురేందర్ రెడ్డి వివరించారు. హెచ్‌ఎంఐఎస్ డాటా సేకరణతో పాటు సకాలంలో సక్రమంగా డాటాను పూర్తి చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో అలసత్వం వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్లు రజిత, శ్రీరాములు, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమా, డీ డీ ఏం కార్తీక్, వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్, డిప్యూటీ డెమో బాలయ్య, ఎన్‌హెచ్‌ఎం డీఎస్‌ఓ పద్మయ్య, సీహెచ్ ఓ సత్యనారాయణ, డాప్ క్యు సూపర్వైజర్ శ్రీనివాస్, ఐసీటీసీ, డీఎస్‌ఆర్‌సీ, మొబైల్ ఐసీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు




ప్రజాపక్షం/లోకేశ్వరంః మండలంలోని పంచగుడి సమీపంలో ఎన్నికల కోడ్ సందర్భంగా అధికారులు మహేందర్ కానిస్టేబుల్ మోహన్ వచ్చే వాహనాలను ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాలను అధికారులు పరిశీలించడం జరుగుతుంది.

## దుండగులనుపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/బైంసాః మాల్కాజిగిరి జిల్లాలోని జ్యోతి నగర దోబి గాట్ దగ్గర ఏర్పాటు చేసిన చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండుగలు దొంగిలించడం యావత్ తెలంగాణలోని, బహుజనులందరిని అవమానించడం జరగింది ఇట్టి విశయం పై అక్కడి ప్రభుత్వ అధికారులు త్వరలోనే దుండగులను గుర్తించి అరెస్ట్ చేసి వారిని శిక్షించాలని, తెలంగానా రజక సంఘాలా సమన్వయకమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ సుంకెట.పోశెట్టి డిమాండు చేశారు. లేని ఎడల రాష్ట్రా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు.

## గర్భిణీ, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలి



ప్రజాపక్షం/కొత్తపల్లిః గర్బిణీలు బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని సిడిపివో లక్ష్మి నారాయణ అన్నారు. కొత్తపల్లి మండలంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. నలుగురు పిల్లలకు అన్నప్రాసనతో పాటు తల్లులలచే పోషణ ప్రతిజ్ఞ చేశారు. సూపర్ వైజర్ అరుణ, ఎఎన్‌ఎం , అంగన్‌వాడీ కార్యకర్త రమణ, పద్మ, వెంకటలక్ష్మి , జయ కుమారి తదితరులున్నారు.

## నిర్లక్ష్యపుటంచున ప్రయాణాలు!





ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేటః ఎల్లారెడ్డిపేట మండలంలో మీకోసం అంటూ ప్రతీగ్రామాలలో పోలీసులు ప్రజలకు ట్రాఫిక్ నిభందనలు ఉల్లంఘించవద్దని అవగాహన కల్పిస్తున్నారు.అయినా కొంత మందికి మార్పు కనబడటం లేదని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.గురువారం మైనరు బాలురు ఇద్దరు ద్విచక్రవాహనం కోట్టడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.అంతేకాకుండా మండల కేంద్రంలో ఉంటున్న ఓట్రాలీ బండికి ఇరువైపుల రక్షణ లేకుండా డోర్స్ లేకుండా విచ్చలవిడిగా గూడ్స్‌ను తరలిస్తున్నారు.కొంత మంది కాలం చెల్లిన వాహనాలు ఇష్టానుసారం తిప్పుతున్నారని మండల ప్రజలు పేర్కొంటున్నారు.గొల్లపల్లికి చెందిన ఓ వాహనం కామారెడ్డి నుండి ప్రజలను ఎక్కించుకునే వాహనం ఏకంగా గూడ్స్‌నే తలపిస్తూ వాహనం పరిమితికి మించి అధికలోడ్‌తో రోజు వారిగా తిరుగుతున్నారు.ఇలాంటి వారి పట్ల చర్యలుతీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.ప్రమాదం జరిగితే కాని పట్టించుకున్న నాథుడు కరువయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి

## సత్తా చాటిన శాంతినికేతన్ విద్యార్థులు




ప్రజాపక్షం/కడెంః మండలంలోని లింగాపూర్ గ్రామంలోని శాంతినికేతన్ విద్యార్థులు ఇటీవల విడుదతైన సెంట్రల్ సైనిక్ మొదటి లెవెల్ ఫలితాలలో స్కూల్ కు చెందిన విద్యార్థులు, జె.నిఖిల్ చంద్ర,ఏ అఖిల్, జె.అఖిల్,ఆర్ పర్షిత్,అర్హత సాధించారు.రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో సుశాంత్,ప్రభాకార్తీక్,ఎంపికైనరని శాంతినికేతన్ పాఠశాల యజమాన్యం తెలిపారు. సైనిక స్కూల్లో విద్యార్థులు సెలెక్ట కావడం పై విద్యార్థుల తల్లిదండ్రులు లింగాపూర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, శాంతినికేతన్ యాజమాన్యానికి,ఉపాధ్యాయులకు,విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః జగిత్యాల పట్టణంలో గల 25వ వార్డులోని ఎల్ ఎల్ గార్డెన్స్ వెనుక డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మ ణ్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వార్డు ప్రజలు చైర్ పర్సన్‌కు డ్రైనేజీ సరిగా లేక దుర్వాసనలు గురవుతున్నామని, అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని వార్డు ప్రజలు తెలిపారు వార్డులో దోమల బెడద ఉందని, వర్షాకాలంలో ఇండ్లలోకి వర్షాపు నీరు వచ్చి ఇండ్లు మునిగిపోతున్నాయని వచ్చే వర్షాకాలంలోపు తామ సమస్యలని పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్‌లకు వార్డు ప్రజలు వెల్లడించారు.

## టిఎన్‌జిఒల ఆధ్వర్యంలో వివాహ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం /కరీంనగర్‌:** కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్, టీఎన్జీవోస్ సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస రెడ్డి సుజాత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను టిఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణుల వేద ఆశీర్వచనాల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అనుబంధ సంఘ నాయకులు దారం దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, హరికృష్ణ, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మీందర్ సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా ఉద్యోగుల జేఏసి చైర్మన్ శారద, సబితా రెడ్డి, సునీత, సరిత, విజయలక్ష్మి, హరిప్రియ, శైలజ, సుస్మిత, ఏరువ లలితా రెడ్డి, స్వరూప, కృష్ణవేణి, జిల్లా నాయకులు రమేష్, రవీందర్ రెడ్డి, ప్రసాద్, రెడ్డి రాఘవ రెడ్డి, నగేష్ గౌడ్, మన్మీత్ రాజ్‌మనోహర్, అక్బర్, ప్రీతిపాల్ సింగ్ , అజ్గర్, రాజమల్లయ్య, పోలు కిషన్, నాగరాజు, నగేష్ , రాజేశ్వర్‌రావు, సేవియా అఫ్జల్, నాలుగోతరగతి సంఘం అధ్యక్షుడు కేశవరెడ్డి, దాసరి లింగయ్య, నారాయణ రెడ్డి, నాయకులు కొండయ్య, గుంటి బిక్షపతి, ప్రభాకర్ రెడ్డి, రవి, జగన్, శ్రీమాన్‌రెడ్డి, శంషుద్దీన్, ప్రణీత్, అజయ్, ఐసిడిఎస్ రాధా క్రిష్టఫర్, నారాయణ తదితరులున్నారు.

## బైక్ మెకానిక్‌లకు అవగాహన



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కొరకు చర్యలు చేపట్టారు. ఇటీవల యువత కరీంనగర్ రోడ్లపై బైక్ సైలెన్సర్స్ మార్చి ప్రయాణిస్తూ శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తున్నారని, ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారని తెలిసిందన్నారు. ఈ చర్యలను కట్టడి చేసేందుకుగాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలో వన్, టూ, త్రీ టౌన్ పరిధిలో గల బైక్ మెకానిక్‌లందరికీ ఆయా ఇన్స్‌పెక్టర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్‌ల సైలెన్సర్లను మార్చవద్దని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను విక్రయించే వారిపై సైతం చర్యలు తప్పవన్నారు. సూచనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తమ వద్దకు వచ్చే నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లను బిగించేలా చూడాలన్నారు. దొంగ బండ్లుగా అనుమానిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలపాలన్నారు. కార్యక్రమాన్ని కరీంనగర్ టౌన్ పరిధిలో గల ఇన్స్‌పెక్టర్లు సరిలాల్ (వన్‌టౌన్), విజయ్ కుమార్ (టూటౌన్), రవి (త్రీటౌన్)లు నిర్వహించారు.

## దొరల గడీల వద్ద
# ఆత్మగౌరవం తాకట్టుపెట్టిన ఆర్ఎస్‌పి



**ప్రజాపక్షం/కరీంనగర్‌:** బహుజనుల ఆత్మగౌరవాన్ని దొరల గడీల వద్ద డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తాకట్టు పెట్టారని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దొడ్డె సమ్మయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లాల శ్రీనివాస్‌లు దుయ్యబట్టారు. బహుజన వాదం బిఎస్‌పితోనే సాధ్యమన్నారు. గురువారం కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన్ సమాజ్ పార్టీ భారతదేశంలో గొప్ప సిద్ధాంతం కలిగిన పార్టీ అన్నారు. అలాంటి పార్టీని వదిలి వెళ్లిన ఆర్ఎస్‌పి వెంట కార్యకర్తలెవరూ వెళ్లలేదన్నారు. పార్టీ వెంటే ఉన్నందుకు కార్యకర్తలందరికీ ధన్యావాదాలు తెలిపారు. ఎవరు పార్టీని వదిలెల్లినా బహుజన వాదం ఆగదన్నారు. పార్టీ అధినాయకత్వం ఎంతో నమ్మకంతో ఆయనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే ఆయన బహుజనుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 స్థానాలకు అభ్యర్థులను పోటీలో నిలుపుతామని పేర్కొన్నారు. ప్రజలు ఎప్పటిలాగే బిఎస్‌పిని ఆదరించాలని వారు తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి మంద బాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు మాతంగి మల్లేశం, గన్నేరువరం మండలం అధ్యక్షుడు బావండ్ల ఎల్లయ్య, రామడుగు మండల అధ్యక్షుడు ఆరెపల్లి వినోద్, మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు వాసాల బానుచందర్, బిఎస్‌పి నాయకులు పొత్తూరి సురేష్, బందరకంటి సామెల్, కుమ్మరి సంతోష్, గుడిసె ప్రభాకర్, భరత్ తదితరులున్నారు.

## ఎస్‌సి ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/జమ్మికుంటః** కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని గత పదేళ్లుగా అనేక పోరాటాలు చేశామని, అందుకు కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అందుకు 57 ఎస్సీ ఉపకులాలు కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపి అభ్యర్థుల విజయంలో భాగస్వామలయ్యామని తెలిపారు. ఇటీవల క్యాబినెట్‌లో అనిఅభివృద్ధి చెందిన కులాలకు 37 కార్పోరేషన్‌లు ప్రకటించినప్పటికీ మాల, మాదిగ, ఉపకులాలకు మూడు కార్పోరేషన్లు వేర్వేరుగా కాకుండా ఉమ్మడిగా ఒకే ఎస్సీ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన సిరిపాటి వేణును ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా కనుకుర్తి రాజేష్, తూర్పాటి లింగయ్య తదితరులను ఎన్నుకున్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ కమిషనరేట్ రూరల్ డివిజన్‌లోగల చొప్పదండి పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిని సైతం గుర్తించి వారిని బైండ్ ఓవర్ చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టిసారించాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రకాష్ గౌడ్, చొప్పదండి ఎస్సై ఉపేందర్ చారి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకంలో భాగంగా శ్రమదానం

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కరీంనగర్ వారు నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం ఆరవ రోజున మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ప్రాంతీయ అటవీ అధికారి కార్యాలయం పరిసరాలలోని చెత్త చెదారాన్ని వ్యర్థ పదార్థాలను పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు మరియు సామాజికవేత్త డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.గోపికృష్ణ, కె. సతీష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ జీవన్ రెడ్డి మరియు అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు పాల్గొన్నారు.



## సిఎంను కలిసిన కాంగ్రెస్ నాయకుడు సిరాజ్



**ప్రజాపక్షం/కరీంనగర్‌:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సిరాజ్ హుస్సేన్ గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవుల్లో మైనార్టీ నాయకుడినైన తనకు స్థానం కల్పించాలని కోరారు. ఈ మేరకు బయోడేటాను సమర్పించి విన్నవించారు. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని వీడకుండా వివిధ హోదాల్లో పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్న తనకు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించి న్యాయం చేయాల్సిందిగా కోరారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తప్పకుండా మైనార్టీలకు పార్టీ, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు

## పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/శంకరపట్నంః** చిన్నారుల పెంపకంలో తల్లితో పాటు తండ్రి తమ వంతు పాత్ర పోషించాలని ఐసిడిఎస్ సిడిపిఓ సబిత అన్నారు. గురువారం మండలంలోని కేశవపట్నం, చింతలపల్లి గ్రామాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి పోషకాహారంపై మహిళలు, పురుషులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు, చిన్నారులకు రక్తహీనత తగ్గించేందుకు , మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారాన్ని అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ సేవలను వినియోగించుకుని ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని పొంది ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని, చిన్నారుల ఎదుగుదల కోసం పురుషులు మహిళలకు పౌష్టికాహారం తయారీలో తమ వంతు సహాయ సహకారాన్ని మహిళలకు అందించాలని సూచించారు. పురుషులకు వంటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కవిత, స్రవంతి, ఆయుర్వేద డాక్టర్ సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు తదితరులున్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం



**ప్రజాపక్షం/పెగడపల్లిః** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులచే అలివేలు మంగవెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాతలైన గంద్ర వెంకట్రావు ప్రేమల, ప్రవీణ్‌రావు అనూష కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒరుగల శ్రీనివాస్, గొల్లపల్లి రామచంద్రం, కోశాధికారి భోగ గోపికృష్ణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బోయినిపల్లి లక్ష్మణ్‌ఆవు, మాదారపు కరుణాకర్‌రావు, భూమాడి గంగారెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులున్నారు.

## సోమవారం హోలీ



**ప్రజాపక్షం/బైంసా:** ముధోల్ నియోజకవర్గంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా సూచన మేరకు హిందు బంధువులందరు హోలీ పండుగ ను ఆదివారం కామదహన కార్యక్రమం మరుసటి రోజు సోమవారం రోజున హోలీ పండుగ నిర్వహించుకోవాలని వేద పండితుల సూచించిన విధముగా నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల్ వార్ వెంకటేష్,వేద పండితులు సధన్వా చారి, శిరిణ్ బెలే,విహెచ్‌పి నగర కార్యదర్శి పెరుగు నవీన్,లంక గంగాధర్ రాందాస్ తదుతరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



**ప్రజాపక్షం/కడెం:** ప్రపంచ అటవీ దినోత్సవన్ని పురస్కరించుకుని వన్యప్రాణుల సంరక్షణ చర్యలలో బాగంగ గ్రామాల్లో పశువులకు ఉచిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డిఆర్‌ఓ లు సిద్ధార్థ,ప్రకాష్ అన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో మండల అటవీశాఖధికారి అనిత ఆదేశాల మేరకు కడెం మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారు. కవ్వాల్ పులుల రక్షిత ప్రాంతంలో వన్యప్రాణులకు గ్రామాల్లో ఉండే పశువుల ద్వారా ఎటువంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగా పశువులకు వ్యాధుల నివారణ టీకాలు వేస్తున్నామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అటవీ బీట్ అధికారులు హలీం, సూర్యనారాయణ రాజు, స్థానిక నాయకులు, రైతులు అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ 2 లక్షల 45 వేలు



**ప్రజాపక్షం/జైనూర్ :** లోక సభ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్ గురువారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని జంగావ్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో 2 లక్షల 45వేల రూపాయలు పట్టుబడినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సరైన ఆధారాలు లేకుండా ఎవరు 50 వేలకు మించి నగదు, ఇతర వస్తువులు వెంట తీసుకుని వెళ్లద్దని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున నిత్యం వాహనాల తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గురువారం వాహనాలు తనిఖీల్లో పట్టుబడిన నగదుకు సదరు వ్యక్తుల వద్ద సరైన పత్రాలు చూపని కారణంగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు.

# మహిళల రక్షణ, భద్రత... షీ టీమ్ బాధ్యత




**ప్రజాపక్షం/ మంచిర్యాల:** మహిళల రక్షణ, భద్రత షీ టీం బాధ్యత అని షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ హైమా అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలో గల శ్రీ నందిని నృత్యాలయం గురువు కల్పన విద్యార్థినిలకు మంచిర్యాల షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హైమా మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో అభయ (మై ఆటో సేఫ్) అనే మొబైల్ అప్లికేషన్ ను ప్రారంభించారని, ఈ అప్లికేషన్‌ను అత్యవసర సమయంలో ఎలా ఉపయోగించాలో, దాని ఉపయోగంను విద్యార్థులకు టీచర్ లకు వివరించారు. ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించడం షి టీం బాధ్యత అని, మహిళలు ఏదైనా సమస్య వస్తే దైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, స్కూల్ విద్యార్థినిలకు సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, హక్ ఐ ఆప్ గురించి వివరించారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి మహిళలకు షీ టీమ్ సహాయం చేస్తుందని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు అత్యవసర సమయంలో డయల్ 100 కి, రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ 6303923700 నెంబర్, స్థానిక పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు, వెంటనే స్పందించి మీ రక్షణకై షీ టీమ్, పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుల్ జి. సతీష్, శ్రావణ్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, టీచర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు



**ప్రజాపక్షం/దండేపల్లి :** యాసంగి ధాన్యాన్ని ఐకేపీ సంఘాల ద్వారా కొనుగోలు చేసి ఆర్థిక పుష్టి సాధించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో విఓఎలు, గ్రామ సమైక్య సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోళ్లతో పాటు, పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం కుట్టే బాధ్యత ప్రభుత్వం సంఘాలకు అప్పగించిందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా సాధికారత సాధించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచే విధంగా సభ్యులు కృషి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యా రాణి, డిపిఎం వేణుగోపాల్, ఎపిఎం బ్రహ్మయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అల్లం అనిత, సిసిలు, విఓఎలు, గ్రామ సమైక్య సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన పంటల పరిశీలన



**ప్రజాపక్షం/దండేపల్లి :** దండేపల్లి మండలంలో బుధవారం కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి కల్పన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గత రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని, పంట నష్టపోయిన రైతులను గుర్తించి రైతు వారిగా పంట నష్ట పరిహారం సర్వేను మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేసి పంట నష్ట వివరాలను అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి, కలెక్టర్ ద్వారా పంపించడం జరుగుతుందని తెలిపారు. పంట నష్ట పరిహారం ఇప్పించడానికి తమ వంతు కృషి చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గొర్ల రంజిత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి శరణ్య, రైతులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడి సమక్షంలో చేరికలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ నియోజకవర్గంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మామడ మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి,ఆరేపల్లి గామ తాజా మాజీ సర్పంచ్ అరవింద్ రావు గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు రోజుల్లో నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు లేదని తెలిపారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సీఎం అమలు చేస్తున్నారని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సామ వికాస్ రెడ్డి, కె.శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ సాయి కృష్ణ సాయి నాథ్,భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/బైంసా:** పట్టణంలోని వెండి బంగారం వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవము అన్నదానం(భండార) కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భక్తిశ్రద్ధలతో పాల్గొని వేద పండితులచే దివ్యశీసులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక బైంసా కౌన్సిలర్లు, బిజెపి నేతలు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై అవగాహన



**ప్రజాపక్షం/కడెం:** గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగ పౌష్టికాహారం తీసుకోవాలని మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ అంగన్వాడి టీచర్ లక్ష్మి సూచించారు.గురువారం ఐసిడిఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నచ్చన్ ఎల్లాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ లక్ష్మి అధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు అందించే పౌష్టికాహారం పట్ల వివరించి అవగాహన కల్పించారు.ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను తప్పనిసరిగ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి రమాదేవి,వైద్య సిబ్బంది రేణుక,ఆశా వర్కర్ గోదావరి, సిబ్బంది బుచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ హరినామ సప్త ప్రారంభం



**ప్రజాపక్షం/తానూర్:** మండలంలోని మొగిలి,గ్రామంలో గురువారం అఖండ హరినామ సప్త ప్రారంభ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్,బిజెపి నాయకులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని,పేర్కొన్నారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. గ్రామంలో సప్త నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనలతో పాటు క్రమశిక్షణ,జీవన విధానంలో మార్పు వచ్చి చెడు వ్యాసనలకు,ఉండడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం నూతన గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంతోస్ పటేల్,మరోతి బిజెపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాండ్లి గ్రామంలో ఘనంగా ఆంజనేయ స్వామి పూజ



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండలంలోని కాండ్లి గ్రామంలో గురువారం రోజున అజయ్ స్వగృహంలో ఆంజనేయస్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అంజన్న స్వామి భక్తులు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరిగిందని భక్తులు తమ తమ మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని పాడి పంటలు వ్యాపారాలు తదితర అభివృద్ధి పనులు బాగా అభివృద్ధి చెందాలని మొక్కడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ సునీల్ సాయి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నయనానందం నృసింహుని కల్యాణ మహోత్సవం





**ప్రజాపక్షం / ధర్మపురి :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన వేడుక అయిన స్వామివారల కళ్యాణ మహోత్సవం గురువారం వేలాది మంది భక్తజనం సమక్షంలో వైభవంగా కన్నుల పండువగా జరిగింది. దేవస్థాన ఆవరణలోని శేషప్ప కళావేదిక శ్రీ యోగానంద, శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామివారల కళ్యాణ మహోత్సవాన్ని గురువారం గోధూళి సముహూర్తంలో అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయం పద్ధతిలో భక్తుల కరతల ధ్వనుల మధ్య ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ నేతృత్వంలోని అర్చకులు స్వామివారల కళ్యాణ మూర్తులను మంగళవాయిద్యాల మధ్య పుష్పాలంకరణ చేసిన శేషప్ప కళావేదికపై తీసుకువచ్చారు. ఈ ఆనంద క్షణాల కోసం ఎదురు చూస్తున్న వేలాది మంది భక్తులు చేసిన గోవిందా.. గోవిందా నామస్మరణలతో దేవాలయ ప్రాంగణం పులకరించిపోయింది. లోక కళ్యాణార్థం ఏటా నిర్వహించే ధర్మపురీశుల వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మహారాష్ట్రలోని నాందేడ్ నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారల కళ్యాణానికి ప్రభుత్వ పక్షాన కలెక్టర్ యాస్మిన్ భాషా పట్టువస్త్రాలు సమర్పించారు. సాంప్రదాయం ప్రకారం మండలంలోని రాజరాం, గొల్లపల్లి మండలం చిల్వకోడూర్, వెంగళాపూర్ గ్రామాల నుండి భక్తులు స్వామివారికి తలంబ్రాలను తీసుకువచ్చారు. సాయంత్రం మూల విరాట్టులకు తిరు కళ్యాణం వైభవంగా నిర్వహించారు. దేవస్తాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థాన ఉత్సవ కమిటీ అధ్యక్షులు జక్కు రవీందర్, పురపాలక అధ్యక్షురాలు సంగి సత్తెమ్మ, జెడ్పిటిసిలు అరుణ, బాదినేని రాజేందర్, ఎంపిపి రాజమణి, ఆర్డీవో మధుసూధన్ పాల్గొన్నారు. ధర్మపురి సిఐ రాం నర్సింహరెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఆవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భారీ బందోభస్తు నిర్వహించారు.

### కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న స్వామివారల బ్రహ్మోత్సవాలలో గురువారం జరిగిన ముల్వురు స్వాముల కళ్యాణమహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా పట్టు వస్త్రాలను సమర్పించారు. గురువారం ఉదయం 11గంటలకు స్థానిక ఇసుక స్థంభం వద్దకు చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు స్వాగతం పలుకుతూ ఆలయ సంప్రదాయం ప్రకారం అక్కడి నుండి దేవస్థానం వరకు మంగళవాయిద్యాలతో దేవాలయం వరకు తోడ్కొని వచ్చారు. ప్రధానాలయం శ్రీ యోగానంద నృసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం పట్టువస్త్రాలను కలెక్టర్ అర్చకులకు అందించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు అర్చకులు దేవాశీస్సులు అందజేశారు. అనుబంధ ఆలయంలోని స్వామివారలను దర్శించుకున్న కలెక్టర్‌ల యాస్మిన్ బాషా మీడియాతో మాట్లాడారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐన దర్మపురి క్షేత్రంలో జరుగుతున్న జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జగిత్యాల ఆర్డీవో, ఆలయ ఈవో ఎస్. శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి శ్రీధర్, డిపివో, తహశీల్దార్ కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాలలో ఉచిత అన్నదానం ప్రారంభించిన ప్రభుత్వ విప్

జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న నృసింహుడి బ్రహ్మోత్సవాలకై తరలివచ్చే భక్తులకు స్థానిక వ్యాపారుల సహకారంతో దేవస్థానం పక్షాన ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు స్వయంగా వడ్డించారు. రూ.లు 10వేలు విరాళంగా అందించారు. అనంతరం భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, సింహరాజు ప్రసాద్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు ముత్తినేని మల్లేశం, బాదినేని సత్యనారాయణ, రాందేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయి కిరణ్, స్థంభంకాడి గణేష్, పసుపునూటి శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లసెట్టి సుజాత, కొముర్రెల్లి పవన్ కుమార్, నేదూమూరి శ్రీధర్‌లతో పాటు చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, ఆశెట్టి శ్రీనివాస్, జె. సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.



## బీడీ కంపెనీలో తనిఖీలు



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు బీడీ కంపెనీలలో తనిఖీలు నిర్వహించి జనావాసాలలో బీడీ బట్టీలు పెడుతున్న బీడీ కంపెనీ యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌ఫెక్టార్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, రమేష్, రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా అదనపు ఎస్‌పిగా వినోద్‌కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా వినోద్‌కుమార్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పి సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## రక్తదానం చేసిన పాత్రికేయుడు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాలకు చెందిన సీనియర్ పాత్రికేయుడు జగిత్యాల ప్రెస్ క్లబ్ సలహాదారు గుర్రం చంద్రశేఖర్ 26వ సారి రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడారు. బీర్‌పూర్‌కు చెందిన దండ్ల వెంకటమ్మకు అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో గురువారం పాత్రికేయుడు గుర్రం చంద్రశేఖర్ 26వ సారి రక్తదానం చేశాడు. జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, ప్రతినిధులు తిరునగిరి శ్రీనివాస్, ద్యావర సంజీవరాజు, గుండేటి రాజు, గాజుల శ్రీనివాస్, చింత రోజా , రవీంధర్‌రావు, కాంతారవు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జగిత్యాల అసెంబ్లీ కోఆర్టినేటర్ ఆకుల నాగరాజు తదితరులు చంద్రశేఖర్‌ను అభినందించారు.

## పరబ్రహ్మామూర్తి మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు



**ప్రజాపక్షం/సిరిసిల్ల :** కుసుమ రామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శివానగర్ సిరిసిల్లలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై దురిసేడు పాఠశాలకు వెళ్లిన ఎన్.వి.పరబ్రహ్మ మూర్తి గురువారం ఉదయం 3 గంటలకు గుండెపోటుతో మరణించిన వార్త తెలుసుకొని శివనగర్ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. శివానగర్ పాఠశాలలో 10 సంవత్సరాలుగా పనిచేసి పాఠశాల సర్వతో ముఖ అభివృద్ధికి తోడ్పడిన ఒక గొప్ప వ్యక్తి 30 సంవత్సరాల పైబడిగా సర్వీస్ పూర్తి చేసి అందరితో ఆత్మీయంగా ఉన్న వ్యక్తి మరణించడం పాఠశాలకు తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతంకు అవిరాళంగా కృషి చేసిన ఒక గొప్ప వ్యక్తి, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లారపు పురుషోత్తం, ఉపాధ్యాయులు, పాకాల శంకర్ గౌడ్,రవీందర్, కుమ్మరి మల్లేశం, గోవిందరావు, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశం, సమ్మయ్య, సంధ్యారాణి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకులను తనిఖీ చేసిన చైర్‌పర్సన్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల పట్టణంలోని త్రాగునీటి ట్యాంకుల ను మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ గురువారం ఆకస్మీక తనిఖీలు నిర్వహించారు త్రాగునీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రంగా ఉన్న వాటిని లీకేజీల ను పరిశీలించి రిపేర్ చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులను కోరగా అప్పటికప్పుడు పైప్‌లైన్ గత 25 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టాగా వాటిని నేడు లీకేజీలతో ఉందని వెంటనే మరమ్మత్తులు చేపట్టి సమస్య పరిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నిత్యం అందించే త్రాగునీటి ట్యాంకులను 15 రోజుల కొకసారి శుభ్రపరచాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసకుంటామని హెచ్చారించారు.



### సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా చైర్ పర్సన్‌గా నియమాకం అయిన సందర్బంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ చుక్క నవీన్, సాయిబాబా మందిరం చైర్మన్ బల్మూరి సతీష్‌కుమార్, నాగుల కిషన్‌గౌడ్, వైస్ చైర్మన్ మారా కైలాసం, కోశాధికారి రాంకిషన్‌రావు, కళాశ్రీ గుండేటీ రాజు, కంచి కిషన్, కడాలి రామకృష్ణ, తౌటు రామచంద్రం, అడువాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు



## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మాజీ జడ్పీటిసి తుంగూర్ మాజీ సర్పంచ్ ముక్క శంకర్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీర్‌పూర్ మండలం తుంగూర్ బిఆర్ఎస్ నాయకులు, ఉమ్మడి సారంగపూర్ మండల మాజీ జడ్పీటిసి ముక్క శంకర్‌తో పాటు తదితర బారాస నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### జగిత్యాలలో మహిళలు కాంగ్రెస్‌లో చేరిక

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు బోలిశెట్టి గంగాధర్ 50 మంది యువత, మహిళలు ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** జ్ఞాపక శక్తిని, రోగ నిరోధక శక్తిని మేధాశక్తిని పెంపొందించే ఆయుర్వేద ఔషధాన్ని వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు, గురువారం స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ బాలాజీ రావు ప్రారంభించారు.చిన్న జీయర్ వారి ఆశ్రమంలోని ఆయుర్వేద ఆసుపత్రి నుంచి తయారు చేయబడిన ఈ ఔషధం జీరో వయస్సు నుంచి 16 ఏళ్ల వయసు గల పిల్లలకు పంపిణీ చేశారు. పరిగడుపున పిల్లలకు ఈ ఔషధం వేయించడం వలన రోగ నిరోధక శక్తి జ్ఞాపకశక్తి మేధాశక్తి పెంపొందించబడుతుందని, ఆలోచనలు మెరుగుపరుస్తాయని, అలాగే మాటలు సక్రమంగా రాని వారికి సహాయపడుతుందని వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్, పోదిల్ల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోన్నమనేని స్వరూప, సాదుల సునిత, సౌమిత్రి శ్రావణ్ కుమార్, రంగచార్యులు, అల్లాడి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కన్వీనర్, నూతన వైస్ చైర్మన్‌లకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ కన్వీనర్ గా నియమితులైన ఇనుముల సతీష్ ను,మంథని మున్సిపల్ నూతన వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయిన సీపతి బానయ్యను మంథని మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ మేరకు మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మ వాడ కు చెందిన పలువురు మున్నూరు కాపు సంఘం సోదరులు నూతనంగా ఎన్నికైన వారి ఇద్దరికీ పూల బోకే ఇచ్చి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్ వి. కె. రవి, పోచమ్మ వాడ మున్నూరు కాపు సంఘం నాయకులు లైసెట్టి రాజు,ఐలి ప్రణీత్,ఐలి గణేష్ ,తాటి తిరుపతి,కొట్టే సంపత్ ,శెట్టి చెందు, ఓదెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ (ఐజి) తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో , ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని, ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని , బాధితులు నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదని డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అని అన్నారు. ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుందని, నిరంతర నిఘా ఉంటుందని, ఆడపిల్లలను,మహిళలను వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా వారిపై కఠినంగా చర్యలు ఉంటాయాని, ఇప్పటివరకు 15 మంది అమ్మాయిలు రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగిందని, మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగిందని అన్నారు.

# వైభవంగా వేణు గోపాలస్వామి కల్యాణం వేడుకలు



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు భాగంగా శ్రీ రుక్మిని సత్యభామ సమేత స్వామివారి తిరు కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది, బుధవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు, స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంతకుముందు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం జరిగింది, స్వామివారి రథం పురవీధుల గుండా ఊరేగించారు, మహిళల కోలాటాలు. భక్తుల భజనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఆలయంలో జరిగిన కళ్యాణ వేడుకల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆలయ ధర్మకర్తల మండలితో కలసి వచ్చి తలంబ్రాలు తీసుకొచ్చారు, పూజారి సౌమిత్రి శ్రావణ్ కుమార్ తోపాటు పలువురు పూజారులు పాల్గొని స్వామి వారి కల్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు, కాగ గురువారం రాత్రి శివాలయంలో అలకకు వెళ్లిన స్వామి వారినీ తీసుకువచ్చి పురవీధుల గుండా వేణుగోపాలస్వామి దేవాలయం వరకు ఊరేగించారు.ఆలయ చైర్మన్ పల్ల మురళి, మునిసిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ , జెడ్పిటిసి మినుపాల స్వరూప, శివాలయం చైర్మన్ సత్యనారాయణ, వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్ పలువురు పాల్గొన్నారు.

# పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా పోలాస సత్యనారాయణ

ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘ భవనంలో జరిగిన స్వర్ణకార సంఘ ఎన్నికలలో భాగంగా అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ పోలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. స్థానిక పట్టణ స్వర్ణకార సంఘ భవనం నందు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం అధ్యక్షులు పోలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), కోశాధికారి కనపర్తి భాస్కరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, గౌరవాధ్యక్షులు బొజ్జ శంకరయ్య , ఉపాధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచా రి, సహాయ కార్యదర్శి పీహెచ్ వెంకటస్వామి,ఆర్గనైజిం గ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్, కార్యవర్గ సభ్యుల చే పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు మారు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు ధ్రువీకరణ పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చే యించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కందుకూరి పూర్ణాచారి, గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెం కట నరసయ్య, కట్ట సదానందం , రంగు శ్రీనివాస్ రా జు, ముఖ్య నాయకులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అందరూ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.



# అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్



**ప్రజాపక్షం/ముత్తారం :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఓ రహస్య ప్రదేశంలో నిల్వచేసిన ఇసుకను మంథని తహశీల్దార్ ఆదేశాల మేరకు సిరిపురం బ్యారేజ్ రోడ్ లో అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులచే నిల్వ చేసుకున్న సుమారు 25 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును సీజ్ చేసి గ్రామ పంచాయితీ కార్యాలయం సిరిపురం కు తరలించి గ్రామ కార్యదర్శి కి కస్టడీ నిమిత్తం అప్పగించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యదర్శి సమక్షంలో నిల్వ ఉంచిన ఇసుకకు రక్షణ కోసం స్థానిక ఎస్సై కి ఆదేశాలు జారీ చేసినట్లు తాసిల్దార్ సిబ్బంది తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకన తరలిస్తూ అక్రమంగా ఇసుకను డంపు చేస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు.

# దంపతులకు శేష వస్త్రం అందజేత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో, శివాలయంలో పల్ల అశోక్ అంజనీ, పుల్లూరి రమేష్ రమాదేవి ల వివాహ మహోత్సవ సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు, దంపతులకు అమ్మవారి యొక్క శేష వస్త్రం బహుకరించి పూజార్లు పారువేల్ల సంతోష్ , వల్లకొండ మహేష్ లు వీరిని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పద్మనాయక వెలమ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

జిల్లా వెలమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ టి.వెంకటేశ్వరరావు

**ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు కమిషన్ ఏర్పాటు చేసిన విధంగా రాష్ట్రంలో పద్మనాయక వెలమ సంఘం కమిషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూAIVA సూచన మేరకు గురువారం రోజున పెద్దపల్లి జిల్లా వెలమ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమనా రావు కు వినతి పత్రం అందజేయడం జరిగిందని,వారి ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం బాధ్యులు గుజ్జ బుచ్చా రావు, నర్సింగ రావు, బాబురావు, కాంతా రావు, లక్ష్మ ణ రావు, మాధవరావు, సంపత్ రావు, సంపత్ రావు, ప్రభాకర్ రావు, సంపత్ రావు, ప్రకాష్ రావు, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# చెక్‌పోస్ట్ వద్ద పకడ్బందీగా తనిఖీలు

పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం/మంచిర్యాల క్రైం :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సరిహద్దు చెక్ పోస్ట్‌ల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు 24 గంటలు పకడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ గోదావరిఖని లోని గోదావరి బ్రిడ్జి వద్ద చెక్ పోస్ట్, జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ నగదు, ఇతర వస్తువులు కలిగిన వారు తగిన ఆధారాలు చూపకపోతే వాటిని సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఆదాయ పన్ను శాఖ అధికారులకు అందించాలని తెలిపారు. చెక్ పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావలిసిన అవసరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్, సిఐ ఇంద్ర సేన రెడ్డి, తదితరులు ఉన్నారు.

